www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 ఆగస్టు 2024
5
తిరుపతి



## శ్రీవారి మెట్టు వ్యాపారుల పొర్లుదండాలు

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

శ్రీవారి మెట్టు వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం టిటిడి పరిపాలన భవనం ముందు పొర్లు దండాలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య, ఖమ్మం సంఘం అధ్యక్షులు కేశవులు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర మాట్లాడుతూ వారం రోజులుగా వ్యాపారులు నిరసన చేస్తున్నా టిటిడి యాజమాన్యం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం, చిరంజీవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తికమక వాతావ'రణం'

- వర్షాకాలంలోనూ 'భగభగ'లు
- పగలు ఉక్కపోత..రాత్రి నిద్రలేమి..

**ప్రజాశక్తి - డక్కిలి**

వానాకాలం కొనసాగుతున్నా.. ఎండాకాలం వాతావరణమే కన్పిస్తోంది. కొద్దిరోజులుగా ఉదయం ఎనిమిది గంటలకే ఎండ భగభగమంటోంది. పగటి పూటతోపాటు రాత్రి వేళల్లోనూ తీవ్ర ఉక్కపోత, చెమటతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాన్లు వేసినా...వాతావరణం వేడిగా ఉంటోందని, ఏసీల వాడకం తప్పడం లేదని అంటున్నారు. ఫలితంగా కరెంటుకు సైతం డిమాండ్ పెరుగుతోంది. వెంకటగిరి ప్రాంతంలో ఏటా జూన్ నుంచి తొలకరి జల్లులతో వానలు మొదలై నవంబర్ వరకు విస్తారంగా కురిసే వర్షాలతో వాతావరణం చల్లగా ఉంటుంది. ప్రస్తుతం ఇందుకు భిన్నమైన వాతావరణం నెలకొనడంతో వెంకటగిరి పట్టణవాసులతోపాటు పల్లెజనానికి అవస్థలు తప్పడం లేదు. సోమవారం వెంకటగిరి ప్రాంతంలో గరిష్ట ఉష్ణోగ్రతలు గరిష్టంగా 36 డిగ్రీలు నమోదయ్యాయి. రాబోవు వారంరోజులూ ఇదే పరిస్థితి కొనసాగి ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గాలిలో తేమ శాతం పడిపోవడమే.. వాతావరణంలో సంబంధిత మార్పులకు కారణమని నిపుణులు అంటున్నారు. పగలంతా భగభగ ఎండలు, వారంలో రెండు మూడు రోజులు సాయంత్రం వేళల్లో చిరుజల్లులు పడటం నిత్యకృత్యంగా మారింది.

రుతువులకు భిన్నంగా ప్రస్తుతం కార్తెలు మారుతున్నాయి...ఋతు పవనాలు తొంగి చూస్తున్నాయే తప్ప, వర్షాకాలంలో సరైన వర్షాలు లేక పోవడంతో ప్రజలు గ్రీష్మ తాపాన్ని చవి చూస్తున్నారు. ప్రస్తుత వాతావరణం రోహిణి కార్తెను తలపిస్తోందని ప్రజలు అల్లాడిపోతున్నారు. పగలు అధిక ఉక్కపోతతో పాటు విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పగలు సంభవించిన ఉష్ణోగ్రతల వల్ల రాత్రి సమయంలో కూడా ఉష్ణోగ్రతలుకొనసాగడం, భవనాలు, గదులు, మంచాలపై ఉండే పరుపులు వేడెక్కి పోవడంతో నిద్ర సరిగా పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం ఆశ్లేష కార్తె ముగిసి మఖ కార్తె నడుస్తోంది. వర్షాలు కురవవలసిన సమయంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం వల్ల ప్రజలు పగటిపూట ఉక్కపోత, రాత్రి పూట నిద్రలేమితో సతమతమవుతున్నారు. మరో పక్క వర్షాల జాడ లేకపోవడంతో పల్లెల్లో వాగులు, వంకలు ఎండిపోయాయి. బావుల్లో నీరు అడుగంటిపోయి సాగు చేసిన పంటలకు సాగునీటి ఇబ్బంది తప్పడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి వరంగా కార్తెల ప్రకారమైన వర్షాలు కురిసి తమ పంటలు దక్కకపోతాయా అని రైతులు ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.

### గ్లోబల్ వార్మింగ్ వల్లే ...

ప్రకృతి సమతుల్యానికి మానవుడు చేస్తున్న తప్పిదాల వల్లే గ్లోబల్ వార్మింగ్ రోజురోజుకీ పెరిగిపోతోందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకీ పెరిగిపోతుండటం, చెట్లు విరివిగా కొట్టేస్తుండటం, తదితర కారణాల వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల వర్షాలు కురవటం లేదని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

## ఆర్‌బిఐ జాతీయస్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఆర్‌బిఐ 90వ వార్షికోత్సవ వేడుకల నేపథ్యంలో విద్యార్థులకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన, ఆర్థిక క్రమశిక్షణపై ఆన్‌లైన్ క్విజ్‌ను మూడు దశల్లో నిర్వహిస్తోందని, దీన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. ఈ మేరకు పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. జాతీయ స్థాయి ప్రథమ బహుమతి 10 లక్షలు, ద్వితీయ బహుమతి 8 లక్షలు, తతీయ బహుమతి 6 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి1వ బహుమతి 2 లక్షలు, 2వ బహుమతి 1.5 లక్షలు, మూడో బహుమతి ఒక లక్ష రూపాయలుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిక కోసం ఆన్‌లైన్ క్విజ్ నిర్వహణ ఉంటుందని, సెప్టెంబరు1, 1999న లేదా ఆ తర్వాత జన్మించిన (సెప్టెంబర్ 1.2024 నాటికి 25 ఏళ్లలోపు) విద్యార్థులు అర్హులని, జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.క్విజ్ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ కొరకు వెబ్సైట్ చూడాలని సూచించారు.



## స్విమ్స్‌లో ఎంబిబిఎస్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

**ప్రజాశక్తి – తిరుపతి సిటీ**

స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సులో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఉప కులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ తెలిపారు. నీట్‌లో ర్యాంకులను సాధించిన ఆరుగురు విద్యార్థినులు ప్రవేశం పొందారని తెలిపారు. ఆలిండియా కోటా ద్వారా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో మొత్తం ఆరుగురు విద్యార్థినులు వివిధ కేటగిరీల కింద యం.బి.బి.ఎస్. కోర్సు నందు అడ్మిషన్ పొందారు. న్యూఢిల్లీకి చెందిన ఆద్యాసింగల్, హర్యానా నుంచి ప్రియాంషు, న్యూఢిల్లీ నుంచి మార్గల్ మంద్రో, నాందేడ్ నుంచి మానస్ గానేవార్, కేరళ రాష్ట్రం నుంచి లివింగ్ జాయ్ ఉన్నారు. తాము ఎలాంటి కోచింగ్‌కు వెళ్లలేదని, ఇంట్లోనే సాధన చేసి, ఎంబిబిఎస్‌లో ఆలిండియా కోటా సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కాళశ్రీ, అసిస్టెంట్ డైరెక్టర్ శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

## 'అమర'లో బొటనవేలు శస్త్ర చికిత్స సక్సెస్

**ప్రజాశక్తి - రేణిగుంట**

మదనపల్లికి చెందిన చిన్న రెడ్డప్ప (60)కు వృత్తిరీత్యా పసుపు తయారీ మిషన్లో ప్రమాదవశాత్తు కుడిచేతి బొటనవేలు తెగిపడింది. హుటాహుటిన అమర హాస్పిటల్‌కు బొటన వేలును ఐస్ ప్యాక్ లో ఉంచి తీసుకొచ్చారు. అనంతరం ఆ వ్యక్తికి పరీక్షలు నిర్వహించి అత్యంత క్లిష్టమైన బొటనవేలు మైక్రోస్కోపీ ద్వారా డాక్టర్ వాసుదేవ రెడ్డి బొటనవేలు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బొటనవేలు చికిత్సలో మైక్రోస్కోపీ ద్వారా ఈ శస్త్ర చికిత్స నిర్వహించి, రక్తనాళాలు, కండరాలను ఏర్పరిచి పేషెంట్‌కు తన బొటనవేలును పూర్వస్థితికి తీసుకొచ్చామని తెలిపారు. అమర హాస్పిటల్ సీఏవో వేణుగోపాల్, మార్కెటింగ్ మేనేజర్ నరసింహారావు, పి ఆర్ ఓ మునినాదం పాల్గొన్నారు

## మహిళలకు శిక్షణ వస్తువులు పంపిణీ

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మహిళా వికాస్ శిక్షణా కేంద్రం, నవభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో మహిళలకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విజ్డమ్ క్లబ్ నుంచి తహసున్నీసా బేగం ఆధ్వర్యంలో శిక్షణకు సంబంధించిన వస్తువులను పంపిణీ చేశారు. 'సమయ నిర్వహణ.. సమయపాలన' అంశంపై ప్రేరణాత్మక సెమినార్‌ను మంగళవారం నిర్వహించారు. టైలరింగ్ ఇన్స్ట్రక్టర్ సుజాతకు, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్‌కు ట్రైనింగ్ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో లావణ్య, సుజాత, రిజ్వానా, చందన, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత తెలిపారు. అపోలో ఫార్మసీ, ట్రైనీ కెమిస్ట్ శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటలో పని చేయడానికి పురుష అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఇక యంగ్ ఇండియా తిరుపతి బ్రాంచ్ లో పని చేయడానికి 28ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న స్త్రీ, పురుషులకు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. ఇక రేణిగుంట టీసీఎల్ పరిశ్రమలో పని చేయడానికి 21-32 మధ్య వయసు గల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శ్రీలత తెలిపారు. మరిన్ని వివరాలకు 9440502338, 9985020936 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

## ఏకీకృత పెన్షన్ మోసపూరిత వాగ్దానం : సిఐటియు

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

ఉద్యోగులను మోసగించే మరో బూటకపు ప్రయత్నమే ఈ ఏకీకత పెన్షన్ పథకం (యుపిఎస్) అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు. పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్) తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ నెల 24న కేంద్ర కేబినెట్ ఆమోదించిన యుపిఎస్ పథకాన్ని సిఐటియు తీవ్రంగా నిరసించింది. యుపిఎస్ పేరుతో ఉద్యోగులకు కేంద్రం ఇవ్వచూపిన ప్యాకేజీని చూస్తుంటే ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ రూపంలో తమకు రావాల్సిన చట్టబద్ధమైన బకాయిలను రాకుండా చేయడానికి అదే మోసపూరితమైన కుట్ర పన్నినట్లు స్పష్టమవుతోందని విమర్శించారు. ఒపిఎస్ మినహా మరేదీ ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

## కోనేటి జలాలను అపవిత్రం చేయొద్దు

**ప్రజాశక్తి-సూళ్లూరుపేట**

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు లో ఉన్న శ్రీ అలఘు మల్లరి కష్ణ స్వామి ఆలయానికి సంబంధించి అత్యంత పురాతనమైన పవిత్రమైన కోనేరులోని జలాలను మున్సిపాలిటీ వారు అపవిత్రం చేస్తున్నారు.కొత్తగా నిర్మించిన డ్రైనేజీ నిర్మాణం అసంపూర్తిగా నిర్మించి వదిలేయడంతో ఆ కాలువలోని మురికి నీరు నేరుగా కోనేరులోకి వెళ్లే విధంగా వదిలేయడంతో, పవిత్రంగా భావించే కోనేటి లోని నీరు కాస్త కలుషితమై అపవిత్రంగా మారుతున్నాయి. టీటీడీలో విలీనమై ఉన్న శ్రీ అలఘు మల్లరి కష్ణ స్వామి ఆలయంలో ప్రస్తుతం మహా సంప్రోక్షణ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఆలయానికి సంబంధించి కోనేటి లోని జలాలను ఇలా మురికి నీటితో అపవిత్రం చేయడం పట్ల మన్నారుపోలూరు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిబంధనల మేరకే బదిలీలు : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

నిబంధనల మేరకే నిర్దేశిత గడువులోగా బదిలీలు చేపట్టాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలపై ఆంక్షలు సడలించి కొన్ని ముఖ్య శాఖలలో బదిలీలకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో పలు శాఖలలో జి. ఓ మేరకు బదిలీల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలపై జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలిసి మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీల నిబంధనల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన వారు కంపల్సరీ బదిలీ, రిక్వెస్ట్ బదిలీలు తదితర అంశాలు ప్రభుత్వం నుండి అందిన ట్రాన్స్ఫర్ జీఓ లోని నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవకతవకలకు, ఫిర్యాదులకు తావు ఉండరాదని సూచించారు. కంపిటెంట్ అథారిటీ వారు సదరు బదిలీలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, తిరుపతి కలెక్టర్లు కలిసి చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ సిఈఓ ఆది శేషా రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, గ్రామ వార్డు సచివాలయం అధికారిని సుశీల దేవి పాల్గొన్నారు.

### ప్రతి అర్జీని పరిష్కరించాలి

'మీకోసం.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా, నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదులు పరిష్కరించినవి మరలా రీ ఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా శాఖఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సామాజిక భద్రత పెన్షన్లను ఆగస్టు నెలకు సంబంధించి సెప్టెంబర్ 1 ఆదివారం ఉదయం 6 కల్లా పంపిణీని ప్రారంభించాలని సూచించారు. కమిషనర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పాల్గొన్నారు.

### జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా కలెక్టర పోస్టర్‌ను ఆవిష్కరించారు. నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు.

## నగరంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని గురువారెడ్డి సమాధుల సమీపంలో గల మస్టర్ గది వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. ఆలస్యంగా విధులకు హాజరయ్యే వారిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం నగరంలోని వైఎస్ఆర్ మార్గం, లక్ష్మీపురం కూడలి, ఎయిర్ బైపాస్ రోడ్డు, ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్య పనులను పరిశీలించారు. నగరంలో ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈ. సంజయ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు. మంగళవారం ఉదయం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో మీకోసం పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు.

## టిటిడి ఉద్యోగులకు తిరుపతిలోనే స్థలాలివ్వాలి

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

తిరుపతి అలిపిరి సమీపంలోని దేవలోక్‌కు కేటాయించిన 150 ఎకరాలను రద్దు చేసి, ఆ స్థలంలో టిటిడి ఉద్యోగులు అందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. టిటిడిలో 100 కోట్ల ముడుపుల నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో జరిగిన నిరసన కార్యక్రమంలో చింతామోహన్ మాట్లాడుతూ డిప్యుటేషన్ విధానాలకు టిటిడిలో స్వస్తి పలకాలని, ఉద్యోగులకే ప్రమోషన్లు ఇచ్చి, మంచి పోస్టులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ప్రతి మంగళవారం ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, గోపి గౌడ్, శాంతి యాదవ్, తేజోవతి పాల్గొన్నారు.

## శ్రీరామలో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)** తిరుపతి–కరకంబాడి మార్గంలో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా విజయ శ్రీ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వాసు మాట్లాడుతూ ప్రతి ఏడూ డైరెక్టర్ అరవింద్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సమాజానికి ఉపయోగపడే ఓ సేవా కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా విభాగం అధికారి ఎస్. చక్రి శ్రీధర్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది హరికష్ణ పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లిస్తేనే దేశం అభివృద్ధి

**ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)** దేశంలో పెద్ద పరిశ్రమలు సకాలంలో పన్నులు చెల్లిస్తే వారిని ఆదర్శంగా తీసుకుని చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు చేసుకునే వారు త్వరగా పన్ను చెల్లింపు చేస్తారని, తద్వారా దేశం ఆర్థిక పురోభివద్ధికి సహకరించిన వారు అవుతామని సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ పి.ఆనంద్ కుమార్ అన్నారు. తిరుపతి అమరావతి నగర్ లోని ఆడిట్ కమిషనరేట్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో పన్ను చెల్లింపు చేసే వారి సంఖ్య 70 లక్షల నుంచి 1.40 కోట్లకు పెరగడం, మధ్యస్త పన్ను స్లాట్ 14.5 శాతం నుంచి 11.5 శాతానికి తగ్గించడం ద్వారా ఆర్థిక అభివద్ధికి బాటలు పడ్డాయన్నారు. ఒకే దేశం.. ఒకే పన్ను విధానం, సరళీకత పన్ను చెల్లింపులతో వ్యాపారస్తులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆన్ లైన్ జీఎస్టీ నమోదు, క్రమబద్ధమైన రిటర్న్ ఫైలింగ్, ఆడిట్ ప్రక్రియలో మార్పు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఎం. అంబి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ ఏ మాలతీ పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా చెట్లు

**ప్రజాశక్తి - సూళ్లూరుపేట**

తిరుపతి జిల్లా పరిధిలోని సూళ్లూరుపేట నుండి కోటకు పోవు ఆర్ అండ్ బి రోడ్డు కు ఇరువైపుల చెట్లు విపరీతంగా పెరిగిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్గంలో నిత్యం ఆర్టీసీ, ప్రైవేట్ కంపెనీల బస్సులు, ఆటోలు, స్కూటర్లు నిత్యం వెళుతూనే ఉంటాయి. ఎదురుగా వచ్చే వాహనాలకు పక్కకు రావాలన్న రాలేని పరిస్థితిలో ఈ పిచ్చి చెట్లు మొలిచాయి. ఈ చెట్లు వల్ల ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకు వచ్చేంతవరకు కనిపించడంలేదని, ఒకవేళ పక్కకు సైడ్ ఇవ్వాలన్నా ఇవ్వలేని పరిస్థితిలో చెట్లు ఉన్నాయని వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగేంతవరకు కాకుండా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకిరువైపులా ఉండే చెట్లను తొలగించాలని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

## 5న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా

**ప్రజాశక్తి-సూళ్లూరుపేట**

సెప్టెంబర్ 5న జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.జ్యోతిబసు పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి కార్మికుడిని రెగ్యులర్ చేయాలని, 2022 సి.ఆర్.సి వేతనాల అరియర్స్ వెంటనే చెల్లించాలని, వాచ్మెన్ నుండి షిఫ్ట్ ఆపరేటర్లగా చేరిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా 27,953 రూపాయలు వేతనాలు చెల్లించాలని, మీటర్ రీడర్స్ కు, పీస్ రేటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ఎస్క్రో అకౌంట్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని, ఏదైనా ప్రమాదం జరిగిన, అనారోగ్యం పాలైన కార్మికునికి వారి కుటుంబ సభ్యులకు పూర్తిగా ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయుడుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆడి. సుబ్రహ్మణ్యం, టి.విజయ్, సిఐటియు నాయకులు బి. పద్మనాభయ్య, సుంకర అల్లెయ్య పాల్గొన్నారు.

## రాజన్న ఫౌండేషన్‌కు సిఎస్ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు

**ప్రజాశక్తి - రేణిగుంట**

అమర రాజా కంపెనీ సౌజన్యంతో నడిచే రాజన్న ఫౌండేషన్ నైపుణ్యాభివద్ధి విభాగం ప్రతిష్టాత్మకమైన సి ఎస్ ఆర్ టైమ్స్ గోల్డ్ అవార్డు 2024ను అందుకుంది. ఈ అవార్డును గోవా రాజ్‌భవన్‌లోని దర్బార్‌హాలులో జరిగిన 11వ నేషనల్ సిఎస్ఆర్సమ్మిట్రా కార్యక్రమంలో అందుకున్నారు. మెరుగైన జీవనోపాధి అవకాశాలను పొందడంలో రాజన్న ఫౌండేషన్ చొరవకు ఈ అవార్డును అందించి గౌరవించింది. రాజన్న ఫౌండేషన్ ద్వారా 2014 లో స్థాపించిన అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 2000 నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాలలో నైపుణ్యాభివద్ధి చేయడమే కాకుండా వారికి అమర్ రాజా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు.ఈ అవార్డు అందుకోవడం పట్ల రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు రాజన్న ఫౌండేషన్ యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ అవార్డును గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, పార్లమెంట్ సభ్యులు సదానంద్ చేతులు మీదుగా రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీష్ రాళ్లపల్లి అందుకున్నారు.

## సహజ వాయువు వినియోగ భాగస్వామిగా 'ఏజి అండ్ పి'

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్**

భారతదేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ తిరుపతి, శ్రీ సిటీ యొక్క ఇంధన అవసరాలను పునరావిష్కరించటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తిస్తూ సమగ్ర గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ ను అభివద్ధి చేయటం ప్రారంభించిందని సిఇఒ అభిలేష్ గుప్తా తెలిపారు. తిరుమల బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్లో మీడియాతో మాట్లాడుతూ తిరుపతి పారిశ్రామిక, వాణిజ్య నివాస రంగాలకు తక్కువ ఖర్చుతో కూడిన, పర్యావరణ అనుకూల సహజ వాయువును అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యం. ఇటీవల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు అని తెలిపారు. రీజినల్ హెడ్ గౌతమ్ ఆనంద్ మాట్లాడుతూ ఏజీ అండ్ పి ప్రథమ్ సంస్థ నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, వైఎస్ఆర్ జిల్లా, కడప, అన్నమయ్య, అనంతపురంలతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో నెట్‌వర్కును అభివృద్ధి చేస్తోందన్నారు.

## చవితి వేడుకల్లో రికార్డు డ్యాన్సులు పెట్టరాదు

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తిరుపతిలో జరిగే వినాయక చవితి పండుగ సామూహిక నిమజ్జనం మహోత్సవంలో రికార్డు డ్యాన్సులు, సినిమా పాటలను నిషేధిస్తూ భక్తి పూరితమైన వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో ఉల్లాసంగా వేడుకగా అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అందరూ సహకరించాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో రానున్న రోజుల్లో చేయాల్సిన పనులపై ఏర్పాట్లు గురించి పర్యావరణహితమైన పండుగగా వినాయక చవితి ద్వారా హిందువుల ఐక్యతను చాటాలని, అశ్లీలమైన నత్యాలు, రికార్డు డ్యాన్సులు చేసే విధంగా ప్రోత్సహించే వారిని దూరంగా పెట్టాలని, ఆదర్శవంతమైన పండుగలా జరుపుకోవాలని, అన్యులను దూరంగా ఉంచాలన్నారు. ఈ నెల 31న కమిటీ కేంద్ర కార్యాలయాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. వినాయక సాగర్ మధ్యలో భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడమే లక్ష్యంగా రానున్న రోజుల్లో అందరూ కలిసి కషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గౌరవ సభ్యులు మాంగాటి గోపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి , ఊకా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆదమరిస్తే... గుంతలోకే....!

ప్రజాశక్తి–తిరుపతి(మంగళం)

తిరుపతి–కరకంబాడి మార్గంలోని మంగళం రవాణా శాఖ కూడలి నుండి శెట్టిపల్లి గ్రామం రైల్వేలైన్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండడంతో ఇటుగా ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పనులు ప్రారంభమై చాలాకాలం అయినా ఇంతవరకు పూర్తి కాకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. టిటిడి నిధులతో ప్రతిపాదించబడ్డ 80 అడుగుల రోడ్డు పనులు ప్రారంభం కావడంతో మంగళంలోని స్థానిక ప్రజలు, శెట్టిపల్లి మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. 80 అడుగుల ఈ మార్గంలో తెలుగుగంగ పైప్ లైన్, గ్యాస్ పైప్ లైన్ ఉండడంతో గుత్తేదారు లీకేజ్ లను సరి చేసుకుంటూ పనులు ముందుకు సాగించారు. రవాణా శాఖ కూడలి నుంచి శెట్టిపల్లి మార్గం ప్రారంభంలో రోడ్డు వెడల్పులో భాగంగా తవ్వుతున్న సమయంలో గ్యాస్ పైప్ లైన్ బయటపడటపడింది. ఈ మరమ్మత్తును గ్యాస్ పైప్ లైన్ కు సంబంధించిన వారే చేయాలని గత 20 రోజులుగా వెడల్పాటి గుంతగా చేసి విడిచి పెట్టేసారు. తెలుగు గంగ పైప్ లైన్ లీకేజీ, వర్షపు నీరు చేరడంతో ఈ గుంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఈ గుంతలో పడి ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంటనే గుత్తేదారు, గ్యాస్ పైప్ లైన్ నిర్వాహక సిబ్బంది స్పందించి మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

నీరు చేరి ప్రమాదకరంగా మారిన గుంత

# అడవి పందుల వేట

- విద్యుత్ తీగల వలలో విలవిల
- మనుషులకూ తప్పని ముప్పు
- పట్టించుకోని అటవీ, విద్యుత్ అధికారులు

**ప్రజాశక్తి-యర్రావారిపాలెం:** మండలంలోని అటవీ సమీప గ్రామాల్లో కొంత మంది వేటగాళ్లు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి అడవి పందులను విచ్చలవిడిగా వేటాడుతున్నారు. నెరబైలు, చింతకుంట, ఉస్తి కాయల పెంట, గుండాలు బైలు, మడి చెరువు, నల్ల సముద్రం సమీపంలో పంట పొలాలు దగ్గర అడవి పందులను వేటాడేందుకు హైపవర్‌తో విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. అడవి జంతువులతో పాటు మనుషుల ప్రాణాలు కోల్పోతున్నారు. రైతులు రాత్రి వేళల్లో తమ పంట పొలాలకు నీళ్ల కోసం మోటరు వేసేందుకు వెళ్లినప్పుడు విద్యుత్ తీగలు తగిలి చాలా మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో నెరబైలు పంచాయతీకి తురకపల్లికి చెందిన ఒక రైతు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందారు. కూరపత్తివారిపల్లి పంచాయతీ గంపల మాదిగపల్లి పంట పొలాల సమీపంలో పులిచెర్లకు చెందిన ఒక యువకుడు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. ఈ ప్రమాదాలను దృష్టిలో వుంచుకుని అడవి పందులను వేటాడుతున్న వేటగాళ్లపై నిఘా వుంచి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఏనుగు అనుమానాస్పద మృతి**

ఇదే తరహాలో పులిగోనపల్లి గ్రామ సమీపంలో మడికెరువు డ్యామ్ అటవీ ప్రాంతంలో రెండు రోజుల క్రితం ఓ భారీ మదపు ఏనుగు మృతి చెందింది. దీనిపై స్థానికులు కరెంటు తీయడం వల్ల ఏనుగు మృతి చెందిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అనారోగ్యంతో మృతి చెందినట్లు నిర్ధారించడం విశేషం.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం**

మండలంలో పంట పొలాలు రక్షణ పేరుతో అడవి పందుల కోసం కొంత మంది వేటగాళ్లు పని గట్టుకుని విద్యుత్ తీగలు అమర్చడం వల్ల అడవి జంతువులతో పాటు మనుషులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై మండల విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు పట్టించుకోకుంటే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**పకడ్బందీ చర్యలు తీసుకుంటాం**

అడవి పందుల కోసం విద్యుత్ తీగలు అమర్చి వేటాడుతున్న వేటగాళ్లపై కఠినంగా చర్యలు తీసుకుంటామని డిఎఫ్‌ఓ సతీష్ రెడ్డి అన్నారు. దీనిపై స్థానిక ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.

**- సతీష్ రెడ్డి, డిఎఫ్‌ఓ.**

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

**ప్రజాశక్తి - గూడూరు టౌన్:** గ్రామాల అభివృద్ధే లక్ష్యమని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు ఎంపిడీవో కార్యాలయంలో మంగళవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గూడూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గ్రామాల సమస్యలను సర్వసభ్య సమావేశంలో ప్రస్తావిస్తే అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. మండల పరిధిలో అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, జెడ్‌పిటిసి యామిని, తహశీల్దారు చంద్రశేఖర్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సబ్సిడీ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:** ప్రభుత్వం రైతులకు పంట సాగులో సాయం అందించేందుకు ఉపాధి ద్వారా సబ్సిడీపై మామిడి, కొబ్బరి చెట్ల పెంపకానికి మొక్కలు అందిస్తుందని, ఆసక్తి కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారి భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాగులో వరి పంట, వేరుశనగ, మిరప, కూరగాయల పెంపకానికి ప్రభుత్వం సబ్సిడీ పథకాలు అందించినట్లే మామిడి, కొబ్బరి మొక్కల పెంపకానికి శ్రీ కాళహస్తి ఉద్యాన క్షేత్రంలో మామిడి, కొబ్బరి మొక్కలు అందుబాటులో వున్నాయని తెలిపారు. మామిడిలో బేనీషా, మల్లికా, బెంగుళూరు , పునాస రకాలు అందుబాటులో వున్నాయని వారు పేర్కొన్నారు. కావలసిన రైతులు 7995086968 (ఉద్యాన అధికారి), ఎంపిఇవో 9100411321 ఫోను నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఇస్కాన్ నిర్వహించిన వివిధ పోటీల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 16 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి దేవి అభినందించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, చర్చాగోష్టి విజేతలు పి భారతి, కే కావ్య, బి సాయి మహిత, కే భువనేశ్వరి, వి భవిత, లావణ్య, ఎస్ అక్షయ, పి వంశిక, ఆర్ తనూజ, ఆర్ చందు, వి పావని, జీ మానస, బి మౌనిష, ఎం మాయశ్రీ, కే మోహిత, ఏం హరిత, ఎం సంజన, టి మునిసరితలు ప్రతిభను చాటారు. ఈ అభినందన కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు భవాని ప్రసాద్, హాస్టల్ వార్డెన్ డాక్టరు స్నేహలత పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

### 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

**ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ :** పట్టణంలో స్వామి వీధిలో ఓ విద్యుత్ స్తంభం హఠాత్తుగా విరిగి వాలిపోయింది. ఆ సమయంలో అక్కడ జన సంచారం లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి హాని సంభవించలేదు. దీనిపై 'నిబంధనలు నిల్.. ' కూలిన విద్యుత్ స్తంభం అనే శీర్షికన 'ప్రజాశక్తి'లో సోమవారం ప్రచురితమైన వార్తకు విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి యుద్ధ ప్రాతి పదికపై విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా చేశారు. దీంతో సకాలంలో అధికారులు స్పందించడంతో ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## క్యాన్సర్ ఉచిత నిర్ధారణ పరీక్షలు

**ప్రజాశక్తి -దొరవారిసత్రం :** దొరవారిసత్రం పిహెచ్‌సిలో ఆరోగ్య సిబ్బంది క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు మంగళవారం ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఉచ్చురు విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఎంఎల్ హెచ్ పి స్వాతి, ఆశ ఉషతో కలసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. తల్లులకు ప్రసవానంతర సంరక్షణ, నవజాతి శిశువులకు అందించాల్సిన పలు రకాల సంరక్షణ గురించి వివరించారు.

## జాతీయ గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలకు పల్లం విద్యార్థులు

**ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:** రేణిగుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 25, 26 తేదీలలో రాష్ట్ర గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలు అండర్ 11,13,15 , జూనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. తిరుపతి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం విద్యార్థులు వివిధ వయసు, బరువుల కేటగిరీలలో 7 బంగారు పతకాలు, 10 రజిత(వెండి ), 8 కాంస్య పథకాలు సాధించి తిరుపతి జిల్లాకు ఛాంపియన్ షిప్ రావడానికి కారణం అయ్యారు. వీరిలో బంగారు , రజత పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు అక్టోబర్ మొదటి వారంలో హర్యానా లోని రోహతక్‌లో నిర్వహించే గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరు జాతీయ పోటీలలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేకు ముక్కంటి ప్రసాదాలు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు మంగళవారం తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందించారు. గూడూరులో పాశం సునీల్ కుమార్‌ను గాలి మురళీనాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు వెంకటరామరాజు, కిసాన్ మోర్చ నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు బీజేపీ మండల అధ్యక్షులు వేడాం కృష్ణయ్య, జనసేన ఉపాధ్యక్షులు యన్నం విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## వైసిపి నాయకులతో నేదురుమల్లి భేటీ

**ప్రజాశక్తి-వెంకటగిరి:** వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులతో భేటీ అయ్యారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అనుసరించాల్సిన వ్యూహం , ప్రతిపక్ష టిడిపి నుంచి స్థానికంగా వైసిపి నాయకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సందర్భంగా చర్చించారు. నేదురుమల్లితో భేటీ అయిన వారిలో దక్కిలి మండల వైసిపి జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి, సదారెడ్డి , కందాటి రాజారెడ్డి, వెంకటగిరి రూరల్ మండలం వైసిపి కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్ బాబు , రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## డిఎస్‌పికి సన్మానం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి డిఎస్‌పిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహమూర్తిని టిడిపి నాయకులు మంగళవారం సన్మానించారు. నరసింహమూర్తిని ఆయన కార్యాలయంలో కలసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి డివిజనులో నిష్పక్షపాతంగా శాంతిభద్రతలు కాపాడాలని ఈ సందర్భంగా టిడిపి నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, శ్రీకాళహస్తి జెడ్‌పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తొట్టంబేడు మాజీ జెడ్‌పిటిసి వెంకటాచలం పాల్గొన్నారు.

## వైభవంగా కాళీయమర్ధనుడికి అభిషేకం

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:** టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమల గోగర్భం సమీపంలోని కాళీయమర్ధనుడైన శ్రీకృష్ణునికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు తోచందనాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ, ఉట్లోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో 77ను రద్దు చేయాలి..

**ప్రజాశక్తి - క్యాంపస్ :** రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులతో కలిసి రిలే నిరాహార దీక్షను మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీ రంగరాజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు మెరుగైన వసతి , పౌష్టిక ఆహారం కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్లో పెడుతున్న భోజనం మూడు పూటలకి 90 రూపాయలు అవుతుందని ప్రభుత్వం పేర్కొంటున్నా హాస్టల్ విద్యార్థులకు 53 రూపాయలు ఎలా సరిపోతాయో ఆలోచించాలన్నారు. ప్రస్తుత ధరలకి అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి పెండింగ్ ఉన్న కాస్మోటిక్స్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాశ్వత భవనాలు కేటాయించాలన్నారు. పీజీ విద్యార్థులు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దుచేసి ఫీజు రీయింబర్సుమెంట్ వచ్చే విధంగా చూడాలని వారి కోరారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్‌కి ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, ప్రవీణ్ కుమార్, వినయ్ పాల్గొన్నారు.

## రేణిగుంట మీదుగా బస్సులు నడపండి..

### ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు సిపిఎం వినతి

ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** పుత్తూరు మండలం ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, కార్మికులు చాలా మంది పుత్తూరు డిపో నుంచి రేణిగుంట మీదుగా తిరుపతికి వెళుతున్నారని వారు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు పుత్తూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ ప్రశాంతికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు నుంచి ప్రయాణికులు రేణిగుంట రైల్వే స్టేషన్‌కు, శ్రీకాళహస్తి ఆలయానికి వెళ్లేవారు, కళాశాల విద్యార్థులు వారి వారి ఇళ్లకు చేరుకునేందుకు పల్లె వెలుగు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్సు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ స్పందించి రేపటి నుండి ఆ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి భాస్కర్, బాష, రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎలాంటి తప్పిదాలూ లేకుండా చూడాలి

### పొదుపు సంఘాల ఇసి సభ్యులకు ఎంపిపి సూచన

మాట్లాడుతున్న ఎంపిపి మునివేలమ్మ

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** పొదుపు సంఘాల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఎంపిపి మునివేలమ్మ ఈసి సభ్యులకు సూచించారు. మంగళవారం పుత్తూరు మండలం, వైఎంఎస్, జనరల్ ఎంఎస్ సర్వసభ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని 26 సంఘాల ఈసీ సభ్యులు 69 మంది హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఏపీ ఎంసిసిలు హాజరయ్యారు. ఎంపిపి మునివేలమ్మ మాట్లాడుతూ సంఘాల్ని జాగ్రత్తగా చూసుకోవాలని, గతంలో చోటుచేసుకున్న తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అందరికీ అవగాహన కలిగి వుండాలని, ప్రతి సభ్యురాలు నష్ట పోకుండా అభివృద్ధికి కృషిచేస్తూ సంఘాల్ని బలోపేతం చేసు కోవాలన్నారు. బ్యాంకుల ద్వారా, స్త్రీ నిధి, సీఐఎస్‌ల ద్వారా తీసుకున్న రుణాలను జీవనోపాధి అభివృద్ధికి ఖర్చు చేసి ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఏపీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి ఇంకా సంఘాల్లో చేరని వాళ్లను అవగాహన కల్పించి సంఘాల్లో చేర్పించాలని సూచించారు. ప్రతి వివో లీడర్లు లావాదేవీలపై నిఘా వుంచాలని ఎక్కడా తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కొత్తగా ఏంఎంఎస్‌కు అధ్యక్షురాలిగా, టి శకుంతలమ్మ, కార్యదర్శిగా, రాజేశ్వరి, కోశాధికారిగా ఆమ్ములును ఎన్నుకున్నారు. వైఎంఎస్‌కు లీడర్స్‌గా వై హేమ, అధ్యక్షురాలు, చిట్టెమ్మ కార్యదర్శిగా, శాంతి కోశాధికారిగా ఎన్నుకున్నారు.

## బాల్య వివాహాల అనర్ధాలపై అవగాహన

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సిడిపివో

**ప్రజాశక్తి - పిచ్చాటూరు:** ఐసిడిఎస్ పిచ్చాటూరు ప్రాజెక్ట్ సిడిపిఓ పిజెడి శోభారాణి ఆధ్వర్యంలో పులికొండ్రం హైస్కూలులో బాల్య వివాహాల అనర్ధాలపై మంగళవారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. అమ్మాయిలకు భద్రత, రుతుక్రమంపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ప్రతి రోజూ పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు. విద్యపై దృష్టిపెట్టి చదువు కుని పదో క్లాస్‌తో ఆపకుండా ఉన్నత చదువులు చదువుకుని 21 సంవత్సరాలు తర్వాతే వివా హం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్, సూపరు వైజరు టి మారియమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్ పద్మావతి, జిశాంతి, బాలికలు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## నేడు టిటిడి కళ్యాణ మండపానికి భూమి పూజ



**ప్రజాశక్తి - సత్యవేడు:** 1.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న టిటిడి కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం భూమి పూజ నిర్వహించనున్నారు. తిరుపతి కి వెళ్లే రహదారిని ఆనుకొని నడుస్తున్న వారపు సంత స్థలంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేయనున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. టీటీడీ కళ్యాణ మండప నిర్మాణానికి సర్వే నెంబరు 352/4 లో 0–52 సెంట్లు, 352/5 లో 0.37 సెంట్లు, 352/6 లో 0–31 సెంట్లు భూమిని గతంలో రెవెన్యూ అధికారుల ప్రతిపాదనకు అప్పటి కలెక్టర్ ఆమోదించారు. ఈ నేపథ్యంలో టిటిడి కళ్యాణ మండప నిర్మాణం సంబంధించి 1. 20 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు టిటిడికి అప్పగించడంతో గత ప్రభుత్వ హయాంలో శిలాఫలక ఆవిష్కరణ చేశారు. సార్వత్రిక ఎన్నికలు రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ ఎమ్మెల్యే చొరవతో నేడు భూమిపూజ పనులు నిర్వహించనున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాశక్తి - రామచంద్రపురం :** ఆగష్టు 29 గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న తెలుగు భాషోత్సవాలు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, కమ్మ కండ్రిగలో విద్యార్థిని విద్యార్థులకు 'తెలుగు భాష ప్రాధాన్యత' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వాగ్దేవి మాట్లాడుతూ తెలుగు భాష తేనె కన్నా తీయనైందని ఇలాంటి మధురమైన తెలుగు భాషను విశ్వవ్యాపితం చేయాలన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ప్రసంగిస్తూ విద్యార్థులు భాషా నైపుణ్యాలపై పట్టు పెంపొందించుకోవాలని, మాతృభాషలో నైపుణ్యం సాధించినప్పుడే ఇతర భాషలు నేర్చుకోవడం సౌలభ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుకోవాలని నిర్దేశించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థు లను పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు అభినందించారు. విజేతలకు ఆగస్టు 29 న తెలుగు భాష దినోత్సవం రోజున ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాధం, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఉద్యాన శాఖ అధికారిణి యామిని

**ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ:** ప్రభుత్వం అందించే ఉద్యాన శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ప్రభుత్వ ఉద్యాన శాఖ అధికారిణి యామిని సూచించారు. ఉద్యాన శాఖ అందించే వివిధ పథకాలను ఆమె వివరించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా పండ్ల తోటలు నాటితే రైతులకి మామిడికి రూ.7,950లు, జామకి 17,599, డ్రాగన్‌ఫ్రూట్ అంజీర్‌కి 30 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని తెలిపారు. పండ్ల తోటలకి మూడేళ్ల సబ్సిడీ వస్తుందని సూచించారు. కూరగాయలకు హైబ్రిడ్ కూరగాయల పథకం కింద ఒక హెక్టారుకి 20 వేల రూపాయలు, పూల తోటలకు 16వేల రూపాయలు, మల్చింగ్ షీట్‌కి 16వేల రూపాయలు వస్తాయని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలను ప్రభుత్వం కంపెనీల ద్వారా మనకి ఉచితంగా ఇస్తుందని పేర్కొన్నారు. దేశీ మొక్కలకు రూ.20 వేలు, విదేశీ మొక్కలకు రూ. 29 వేలు సబ్సిడీ వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ వేసిన 4 ఏళ్ల పాటు పంటకు, ఎరువులకు కలిపి రూ.42వేలు హెక్టార్లకు సబ్సిడీ రూపంలో వస్తుందని తెలిపారు. పంట చేతికి వచ్చాక దాని కొనుగోలును కూడా కంపినీ చేస్తుందన్నారు. రైతులు ఈ సబ్సిడీలను వినయోగించుకోవాలని, అవసరం ఉన్న రైతులు తమను సంప్రదించాలని ఉద్యాన అధికారిణి యామిని (7995086941) తెలిపారు.

## మొక్కలు పంపిణీ

మొక్కలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు నియోజకవర్గంలో సెప్టెంబర్–2 వ తేదీ క్లీన్ ఆంధ్ర–గ్రీన్ ఆంధ్ర నినాదంతో అధ్యక్షులు, ఏపి ఉప- ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా జనసేన కార్యాలయంలో మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. జనసేన కేంద్ర కార్యాలయం సూచనల మేరకు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మండల నాయకులకు నేరేడు, వేప, రావి మొక్కలు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గూడూరు నియోజక వర్గం జనసేన కార్యాలయంలో ఉచితంగా మొక్కలు అందుబాటులో వుంచామని, కావలసిన జనసేన నాయకులు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓసి మోహన్, నాయకులు మనోజ్ కుమార్, మహేష్, కార్తీక్, సాయి, తిరుపాల్ సుమన్ రమేష్ పాల్గొన్నారు.

## 'డ్రగ్స్ ఫ్రీ ఇండియా' పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌వియు విసి అప్పారావు, వర్సిటీ అధికారులు

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపల్స్ చేతుల మీదుగా 'డ్రగ్స్ ఫ్రీ ఇండియా' పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలో డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి వాటిపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించాలని కోరారు. వాటిని తీసుకున్న వారిపై మానసిక శారీరక అనారోగ్యాలతో పాటు డ్రగ్స్ తీసుకున్న వారి అసహజ ప్రవర్తనలు సమాజంపై కోలుకోని తీవ్రమైన ప్రభావాలు చూపుతున్నా యన్నారు. దీనిపై వర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు 29న వక్తృత్వ పోటీలు, 30న క్విజ్, 31 న ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి శ్రీసాయిరాం ఛారిటీస్ వితరణ

**ప్రజాశక్తి - గూడూరుటౌన్ :** గూడూరు పట్టణంలోని శ్రీ సాయిరాం ఛారిటీస్ వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంటెంట్ శ్రీకంటి రామ్మోహన్ రావు దాతృత్వంతో ఇన్‌వెర్టర్‌ను క్లబ్ సభ్యులు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి ఇన్‌వెర్టర్ కావాలని నిర్వాహకులు కోరగా అందిస్తామని తెలిపారు. మన దేశంలో వృద్ధాశ్రమాలు పెరగడం చాలా బాధాకరమని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎంతో ప్రేమగా పెంచి పెద్ద వారిని చేస్తారని అలాంటి తల్లిదండ్రులపై పిల్లలు బాధ్యతగా ఉండాలని సూచించారు. వృద్ధాశ్రమానికి రాబోయే రోజుల్లో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. క్లబ్ సీనియర్ మెంబర్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, అధ్యక్షులు నాగులు, సెక్రటరీ గిరిబాబు, ధనుంజయ రెడ్డి, సనత్ కుమార్ , బొమ్మిడి శ్రీనివాసులు, బలరాం రెడ్డి పాల్గొన్నారు.

## ఐటిడిపి మండల కో ఆర్డినేటర్లకు ప్రశంసాపత్రాలు

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** సత్యవేడు నియోజకవర్గంలోని టిడిపి బలోపేతానికి కృషి చేసిన ఆరుగురు ఐటిడిపి కో ఆర్డినేటర్లకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆ పార్టీ అధిష్టానం పంపిన ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. నారాయణవనం హరి ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లగా టిడిపి కష్టాల్లో ఉన్న సమయంలో ఐటిడిపి కోఆర్డినేటర్లు అన్నింటికి త్యజించి పార్టీ కోసం గట్టిగా పోరాడి పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు. వీరిని టిడిపి అధిష్టానం, అధినేత చంద్రబాబు గుర్తించి ప్రశంసా పత్రాలు పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. అనంతరం ఆరుగురు ఐటిడిపి కో ఆర్డినేటర్లు పి రుద్రయ్య, (నాగలాపురం), దినేష్ హేమంత్ కుమార్ (పిచ్చాటూరు ), రాధాకృష్ణమూర్తి (బిఎన్ కండ్రిగ), మేదరమెట్ల దేవరాజులు, సి రమేష్ రెడ్డి, మహేష్ మాలేపాటిలకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్యాస్ పొయ్యి వితరణ

గ్యాస్ పొయ్యి వితరణ చేస్తున్న జనసేన నాయకులు

**ప్రజాశక్తి- వరదయ్య పాలెం:** మండలంలోని చిన్న పాండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వరదయ్యపాలెం మండల జనసేన అధ్యక్షులు చిరంజీవి యాదవ్, ఉపాధ్యక్షుడు తులసి రామ్, హైస్కూలు విద్యా కమిటీ ఛైర్మన్ పరుశురాంలు మంగళవారం ఐదువేల రూపాయలు విలువచేసే గ్యాస్ పొయ్యిని వితరణ చేశారు. చిన్న పాండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల విద్యార్థుల భోజన అవసరాల నిమిత్తం తమ పాఠశాలకు గ్యాస్ పొయ్యిని అందించాలని కోరారు. స్పందించిన దాతలు పొయ్యిని వితరణ చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ సామాజిక సేవలో సైతం జన సైనికులు ఎప్పుడూ ముందుంటారని ఇకపై ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏదో రూపంలో కొన సాగిస్తామని ఆయన తెలిపారు. అడిగిన వెంటనే సహకారం అందించిన జనసేన సభ్యులకు ప్రధానోపాధ్యాయులు విమల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీపై మెరుపు దాడులు

**ప్రజాశక్తి- యర్రావారిపాలెం:** పోలీసులకు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని నెరబైలు గ్రామ పంచాయతీ బుజ్జేపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మంగళవారం నాటు సారా తయారీ కేంద్రాలపై ఎస్ఐ ఎర్రుస్వామి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో 400 లీటర్ల నాటు సారా ఊట కలిగిన డ్రమ్ములను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా నాటు సారా తయారు చేసినా అమ్మినా పోలీసులకు సమాచారం అందించి నాటుసారా అరికట్టేందుకు సహకరించాలని కోరారు.

## స్వచ్ఛంద సేవకుడు మృతి



జయచంద్రా రెడ్డి (ఫైల్‌ఫోటో)

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** స్వచ్ఛంద సేవకుడు, పేదల పెన్నిధి తిరుమెర్ల జయచంద్రా రెడ్డి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడని తిరుమెర్ల సురేంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినాయక ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు తిరుమెర్ల సురేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం పేదలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను గుర్తించి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం చేసే పేదల పెన్నిధి ఆయన అన్నారు. స్కూళ్లలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలు విద్యా సామగ్రి పరికరాలను విద్యార్థులకు ఉచితంగా అందించే వారని తెలిపారు. తన స్వగ్రామమైన వెస్ట్ వరతూర్ గ్రామానికి సంబంధించి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యం కోసం మంచి నీటి ట్యాంకు ఏర్పాటు, కూర్చునేందుకు దిమ్మెలను ఏర్పాటు చేశారన్నారు. తమ తండ్రి తిరుమెర్ల జయచంద్రారెడ్డి అంత్యక్రియలు బుధవారం నిర్వహిస్తామని అందరూ హాజరు కావాలని కోరారు.

## అభివృద్ధి పనులపై సమావేశం

**ప్రజాశక్తి - పిచ్చాటూరు:** సత్యవేడు నియజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల మంజూరు, పురోగతి పై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా వీసీ వెంకట నారాయణ తో మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. వరదయ్యపాలెం మండలంలో ప్రతిపాదించిన సీసీ డ్రైనేజీ నిర్మాణం, లే అవుట్ లను త్వరగా మంజూరు చేయాలని తుడా వీసీ ని ఎమ్మెల్యే కోరారు. పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టు వద్ద తుడా నిధులతో నిర్మిస్తున్న టూరిజం పనుల పురోగతిపై చర్చించారు.


**IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) :: PUTTUR**
**A.S.NO. 33 OF 2023 O.S.NO.175 OF 2012**
**(PJCJ COURT, PUTTUR)**

**Between:**
Smt. Durgam Siddamma ...**Appellant**
**And:**
D.Ravichandra Reddy and 4 others ...**Respondents**

***APPEAL NOTICE TO RESPONDENTS NO.2***

**To**
**R2**
D.Padma Wife of D.Sudhakar, Hindu, aged about 46 years. residing at New D.No.4-11-S1-120. Old Door No.1-04-121, Giripuram, Tirupati, Tirupati District. Andhra Pradesh.

Where the above named appellant filed the above appeal in A.S.No.33/2023 is posted to 30-08-2024 for your appearance. So to the attend on 30-08-2024 at 10.30 A.M. before the said court. Take notice that if you fail to appear before the said Court on that day the matter will be proceeded exparte in your absence.

**P. MUNI BHASKAR,** B.A., B.L.,
**S.LAXMIPATHY,** B.A.,B.L.,
**ADVOCATES FOR APPELLANT, PUTTUR.**

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST. JUDGE:: GUNTUR**
**M.V.O.P.No:1394/2023**

Between:
Paidipamula Sekhar Babu.......Petitioner
AND
S.Purushotham Naidu and Another ...Respondents

**To,**
**R-1:** S Purushotham Naidu,S/o Chengaiah, R/o. Door No. 8-189, Satyanarayana Puram, Rajeev nagar, Thirupathi Urban (Driver of APSRTC Bus Bearing No. AP-16-Z-0513

పై నెంబరు O.P లో పిటీషనర్ యాక్సిడెంట్ కు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:11-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:11-09-2024

**యస్.కాలేషా,**
**పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.**

**IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PUFTUR**
**C.M.A.NO. 1 OF 2024, I.A.NO. 91 OF 2022**
**O.S.NO 29/2022**
**On the file of Civil Judge (Junior Division), Nagari.**

**Between:**
G.Sundararami Reddy ...**Appellant**
**Vs.**
**And:**
1. G.Raghurami Reddy
2. G.Balaji
3. G.Manohara Reddy
4. G. Dorababu ...**Responderes**

***NOTICE TO 2nd RESPONDENT BY PUBLICATION***

**TO**
Sri.G.Balaji. S/o G. Raghurami Reddy, Attur village (Post), Nindra Mandal, Chittoor District, (AP). Now working as Assistant Line Man, APSPDCL, Thondavada Sub-station, Chandragiri Mandal ...**2nd respondent**
Sir,

Please take notice that the appellant has filed the above appeal to set aside the order and decretal order in IA No.91/2022 in OS.NO.29/2022 dated 14.02.2024 passed by learned Junior Civil Judge, Nagari and to allow the appeal with costs. The same appeal is posted to 11.09.2024 for your appearance at 10.30 am. before this Hon'ble Court either in person or through advocate. If you fail to appear on that day the matter will be decided exparte and next step will be passed in the appeal This is the order of this Hon'ble Court.

**V. UDHAYAKUMAR,** B.Com., B.L.,
**ADVOCATE**
Advocate for appellant
D.No.10-112A, Dr. Ramarao Colony, Puttur, Chittoor Dist.,
Cell: 9000858936

**IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE :: PUTTUR**
**E.P.No. 60/2023, O.S.No:236/2022**

**BETWEEN:-**
P.Jayalakshmi Represented by her authorised person P.Lavanya ...**Decree holder**
**AND:-**
P.Krishnaiah & others ...**Judgment debtors**

***NOTICE TO JUDGMENT DEBTORS NO.4, 17, 20, 22, 30 and 32 ORDER 21 RULE 35 OF CP.C***

J.dr No.4: Gopi, S/o Pedhabba, J.dr No.17:- A.Lakshmi, W/o Not Known,
J.dr No.20:- Subramanyam, S/o Krishnaiah,
J.dr No.22:- G. Venkatesulu, S/o Gangaiah,
J.dr No.30:- K.Babu, S/o Not Known,
J.dr No.32:- K.Chengaiah, S/o Guruvaiah, All are residing at Kundi Makula Gunta Village, Nandhimangalam Post, Puttur Mandal, Chittoor District, A.P.

Whereas the under mentioned property in the occupancy of you, has been decree to in favour of plaintiffs suit; You are hereby directed to put the said property in possession of the same, and you are hereby authorised to any person bound by the decree who may refuse to vacate the same.

The above E.P. posted for your appearance before Hon'ble Junior Civil Judge court, Puttur on: 12.09.2024 in person or through your advocate at about 10:30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-Parte.

Date of hearing 12.09.2024.

**B.Raveendra,** B.Sc., B.L.,
**U.S. Rayudu,** M.Sc., B.L.,
**P.G.Venkatesh,** B.Sc., B.L.,
**A.Deepak.,** M.B.A.,L.L.B.,
**Advocates/Puttur.**